

చండూరు : పుల్లెంలలో వృద్ధులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

మునుగోడులో టీఆర్ఎస్(బీఆర్ఎస్)గెలుపు ఖాయం

• గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

చండూరు అక్టోబర్ 8 : మునుగోడు గడ్డపై టీఆర్ఎస్ గెలుపు ఖాయమని గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. చండూరు మండలం పుల్లెంల గ్రామంలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని శనివారం వీధివీధినా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి టీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్(బీఆర్ఎస్)జిల్లా నాయకులు బొబ్బలి శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి వెంకట్‌రెడ్డి, బొడ్డు సతీశ్, గంట రాములు, మరెడ్డి నర్సిరెడ్డి, రాజు, గంట రాములు, కంబాలపల్లి వెంకన్న పాలకూరి రాములు, జానీ, నందిపాక రాజు, రామన్న పాల్గొన్నారు.

చండూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్

మునుగోడులో ప్రభాకర్‌రెడ్డిదే గెలుపు

• వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్

చండూరు, అక్టోబర్ 8 : మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్(బీఆర్ఎస్)అభ్యర్థి గెలుపు ఖాయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ అన్నారు. శనివారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 4, 5 వార్డుల్లో పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజల మధ్య ఉండే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. దొంగే దొంగ అన్న చందంగా కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయి ఇతరులపై నిందలు వేయడం విడ్డూరమన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, కొన్‌రెడ్డి యాదయ్య, గండూరి జనార్దన్, బోడ శ్రీకాంత్, వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పట్టణంలోని 4వ వార్డులో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలి

• వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

చౌటుప్పల్, అక్టోబర్ 8 : మునుగోడు నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 4, 15వ వార్డుల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బీఫాం ఇచ్చి ఆశ్వీరదించిన టీఆర్ఎస్(బీఆర్ఎస్)అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడపగడపకూ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. రూ.22వేల కోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వీరమళ్ల దాసు, ప్రవీణ్, బొడ్డు ముత్యం, కృష్ణ పాల్గొన్నారు.

మోదీ, అమిత్‌షా వచ్చినా టీఆర్ఎస్ గెలుపును ఆపలేరు

• ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, హనుమంతు షిండే

మునుగోడు అక్టోబర్ 8 : మునుగోడు ప్రచారానికి మోదీ, అమిత్‌షా వచ్చినా టీఆర్ఎస్(బీఆర్ఎస్)అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును ఆపలేరని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే హనుమంతు షిండే అన్నారు. శనివారం మండలంలోని చీకటిమామిడి గ్రామంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద గులాబీ కండువాలు కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పథకాలకు ఆకర్షితులై దేశంలోని ప్రజలంతా తమ రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేయాలని కోరుతున్నారని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా వృద్ధులకు రూ.2వేలు, దివ్యాంగులకు రూ.3వేల పింఛన్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మిషన్ భగీరథ పథకం చేపట్టి రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమికొట్టి ఒక్క ఫ్లోరోసిస్ కేసు నమోదు కాకుండా చేసింది టీఆర్ఎస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడుపోయి మునుగోడు ప్రజల ఆత్మగౌరవం కోసం పదవిని త్యాగం చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, టీఆర్ఎస్(బీఆర్ఎస్)మండలాధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, ఎంపీటీసీ ఈద నిర్మలాశరత్‌బాబు, చండూరు మార్కెట్ డైరెక్టర్ ఏరుకొండ శ్రీను, నాగరాజు, జలంధర్, శివరాజు, స్వామి పాల్గొన్నారు.



చీకటిమామిడికి చెందిన వివిధ పార్టీల నాయకులను గులాబీ కండువా కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, హనుమంతు షిండే

అజిలాపురం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

టీఆర్ఎస్(బీఆర్ఎస్)ను భారీ మెజార్టీతో గెలిపించాలి

• ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మర్రిగూడ, అక్టోబర్ 8 : మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్(బీఆర్ఎస్)అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని అజిలాపురం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. బీజేపీ కుట్రపూరిత రాజకీయాలతో మునుగోడు నియోజకవర్గానికి ఉప ఎన్నిక తెచ్చిందని మండిపడ్డారు. కాంట్రాక్టుల సొమ్ముతో ప్రజలను కొనాలని చూస్తున్న రాజగోపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని గ్రామస్తులను కోరారు. దేశమంతా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని, మునుగోడు ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని సూచించారు. అనంతరం గ్రామ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ అనసూయాఅంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లె యాదగిరి, మాజీ సర్పంచ్ మెగావత్ లాలూనాయక్, టీఆర్ఎస్(బీఆర్ఎస్) నాయకులు రొక్కం భాస్కర్‌రెడ్డి, రామిడి వెంకట రమణారెడ్డి, రాజు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డిని పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

• టీఆర్ఎస్(బీఆర్ఎస్)ఆధ్వర్యంలో మునుగోడులో నిరసన

మునుగోడు అక్టోబర్ 8 : ఐదేండ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేసి బీజేపీకి అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడులో పోటీకి అనర్హుడిగా ఎన్నికల అధికారులు ప్రకటించాలని శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీఆర్ఎస్(బీఆర్ఎస్)మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. గెలిచిన మూడు నెలలకే బీజేపీకి అమ్ముడుపోయానని రాజగోపాల్‌రెడ్డి ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో ఒప్పుకున్న విషయాన్ని ఎన్నికల అధికారులు గమనించి ఉప ఎన్నికలో పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏరుకొండ శీను, రావిరాల కుమారస్వామి పాల్గొన్నారు.

గులాబీ పార్టీలోకి చేరికలు

నాంపల్లి, అక్టోబర్ 8 : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుండడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆకర్షితులై టీఆర్ఎస్(బీఆర్ఎస్)లో చేరుతున్నారని ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత అన్నారు. శనివారం నాంపల్లి మండలం లోని ఎస్‌డబ్ల్యూ లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 200మంది ఆమె సమక్షంలో టీఆర్ఎస్(బీఆర్ఎస్)లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికార పార్టీ ఎమ్మెల్యేతోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, కోట్ల కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో అభివృద్ధి జరుగదని పేర్కొన్నారు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని గుజరాత్ నాయకులకు తాకట్టు పెట్టిన రాజగోపాల్‌రెడ్డికి మునుగోడులో డిపాజిట్ దక్కదని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బెక్కం రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీఆర్ఎస్(బీఆర్ఎస్)లో చేరిన కార్యకర్తలతో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత

ఎంపీ కోమటిరెడ్డిని కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి

• ఊకొండి ఎంపీటీసీ సైదులుగౌడ్

మునుగోడు : కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీకి ద్రోహం తలపెడుతున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించాలని ఉకొండి ఎంపీటీసీ పొలగోని సైదులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి పేరును ఆమోదించిన ఎంపీ కోమటిరెడ్డి ఇప్పుడు ప్రచారానికి రాకుండా ఎందుకు దూరంగా ఉంటున్నాడో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజగోపాల్‌రెడ్డి కుటుంబ స్వార్థం కోసం రాజీనామా చేసి నియోజకవర్గ అభివృద్ధికి చేశానంటూ చెబుతున్న మాటల్లో నిజం లేదన్నారు. అన్నాతమ్ముళ్లు అవకాశం దొరికితే యావత్ తెలంగాణాను అమ్ముకుంటారని దుయ్యబట్టారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకొని పార్టీ నుంచి బహిష్కరించాలని, లేకుంటే తామంతా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తామని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న సైదులుగౌడ్